సతీష్ చందర్ సంపాదకులు, కవి, కథకులు, వ్యంగ్యరచయిత. 'వార్త' దినపత్రిక వ్యవస్థాపక సహ సంపాదకునిగా ఆయన రాసిన సంపాదకీయాలు 'కంకి' పేరుతో వెలువడ్డాయి. 'తూటాలకు తలలు వాల్చిన వరికంకులు' అన్న శీర్షికతో రాసిన సంపాదకీయాన్ని రాష్ట్రం నలుమూలలా రైతులు కరపత్రాలుగా పునర్ముద్రించుకుని పంచుకున్నారు. అంతకు ముందు రాసిన సంపాదకీయాలు కూడా 'మండల్-మందిర్' పేరుతో గ్రంథ రూపం దాల్చాయి. 'ఆంధ్రప్రభ' ప్రధాన సంపాదకునిగా ఆయన రచించిన సంపాదకీయాలు తెలుగు పాఠక లోకం పై చెరగని ముద్ర వేశాయి.

పాచిక

అన్ని రోజులూ సరే. ఆదివారం పూట కూడా అదే సంపాదకీయమా? అందుకనే ఆరోజు కోసం -ఇంకాస్త లోతుగా, ఇంకొంత వివరంగా, మరికొంచెం సరదాగా- ఉండాలనుకుని ,'పాచిక' శీర్షిక కింద (2004-2006లో) సతీష్ చందర్ రాజకీయ వ్యాసాలను రాశారు. ఆ సందర్భం నిజంగానే భిన్నమైనది. శాసన సభలో ప్రతిపక్షనేతగా వున్న వైయస్. రాజశేఖ రెడ్డి, ముఖ్యమంత్రిగా వున్న నారా చంద్రబాబు నాయుడూ తమ తమ పాత్రల్ని మార్చుకున్నారు. కేంద్రంలోనూ అంతే. ఎన్డీయే దిగిపోయి, యూపీయే వచ్చింది. చరిత్ర ముఖం మార్చుకుంటున్న తీరుపై సతీష్ చందర్ తనవైన విశ్లేషణలు చేశారు.

PAACHIKA
A book of political essays by Satish Chandar

సతీష్ చందర్
పాచిక

సతీష్ చందర్

రాజకీయ వ్యాసాలు

పాచిక

SMILES & SMILES